Q A

**ప్రశ్న:** *After 15 overs Australia were 121-2 అనే వాక్యాన్ని cricket ప్రత్యక్ష ప్రసారంలో చూశాను. ఈ వాక్యంలో were ఉన్న చోట was ఉండాలి కదా? ఏది, ఎందుకు కరెక్టో వివరించండి.*

*– ఎన్.ధర్మపురి, వెంకటాపూర్, ఆదిలాబాద్ జిల్లా*

**జవాబు:** దేశాల పేర్లతో, ఆ దేశాల జట్లను గురించి మాట్లాడేటప్పుడు plural వాడతాం. India were 121/2 at lunch అన్నప్పుడు అర్థం- Lunch సమయానికి భారత జట్టు (team) లోని players 121 పరుగులు చేశారని. ఇలాంటి సందర్భాల్లో singular గానీ plural గానీ వాడొచ్చు. India was 121/2 అని కూడా అనొచ్చు.

# ప్రతిభ

**ప్రశ్న:** *i) Who/ what/ which లు subject గా వాడిన ప్రశ్నల్లో do/ does/ did ఎందుకు వాడకూడదు? ఇందులో subject గా వాడిన పదాలు ఏవి? eg: Who broke the jug?*

*ii) Who/ what/ which లు object గా ఉపయోగించే సందర్భాల్లో do/ does/ did వాడతాం.*

*eg: Who do you want to play with your team?*

*ఇందులో object గా వాడిన పదాలు ఏవి? subject ఏది? వివరించండి.*

*iii) Part of speech లో verb, adjectives గాను, adverb గాను noun గాను మార్పు చెందుతాయి. వాటి అర్థాలు, వాటిని ఏ విధంగా ఉపయోగిస్తారు? అర్థాన్ని ఎలా తీసుకోవాలో ఒకే మాటను తీసుకుని, sentence pattern పద్ధతిలో వివరంగా తెలియజేయగలరు.*

*iv) Verb forms 6 రకాలు అన్నారు. అవి ఏమిటి? వివరించగలరు.*

*– జి.కె.రావు, హైదరాబాద్*

**జవాబు:**

i) Who, which తో మాత్రమే questions లో do, does, did వాడం. 2) What తో వాడతాం కదా? What do you know? What does he want? What did he say? 3) Who, which తో కూడా negative questions లో do, does, did వాడతాం కదా. Who does not know it? Which (of you) did not do the home work, etc. వీటన్నింటిలో కూడా subject, who, what, which.

ii) Who do you want to play with? ఇక్కడ who, present day English లో whom కు బదులు వాడే మాట. ఇక్కడ subject you. ఎందుకంటే నువ్వు ఎవరితో ఆడాలను కుంటున్నావు? అన్నప్పుడు, subject is you.

iii) మీ question కొంత అస్పష్టంగా ఉంది. నాకు అర్థమైనంతవరకు ఈ example ఇస్తున్నాను, చూడండి.

1. **Beauty (n)** = అందం
   The beauty of Kashmir attracts a large number of tourists.
2. **Beautiful (adj)** = అందమైన, అందంగా ఉన్న.
   The scenery of Kashmir is beautiful.
3. **Beautiful (Adv)** = అందంగా
   He decorated the house beautifully.
4. **Beautify (verb)** = అందంగా చేయటం/ అలంకరించటం. He beautified the place by growing a garden in it = అక్కడ ఓ తోటను పెంచి ఆ ప్రదేశాన్ని అందంగా చేశాడు.

SPOKEN ENGLISH

ఆంగ్లభాషణ 396

**Sentence Patterns**

1) Beauty (Noun)
Noun (Subject) Verb Object
The beauty of Kashmir + attracts + a large ...

2) Beautiful (Adj)
Subject Verb subject complement (Adjective)
The scenery of Kashmir + is + beautiful

3) Beautifully (adv)
Sub Verb Object Adverb
He + decorated + the house + beautifully

4) Beautify (verb)
Subject Verb Object
He + beautified + the place

**iv) 6 forms of the verb**

1. Be forms
2. Be form + ing form
3. Be form + past participle (PP) (Passive Voice)
4. Have/ has/ had/ will have/ shall have etc + PP
5. Doing words I RDW II RDW PDW
   come, comes, came
6. Shall/ should/ will/ would/ can/ could may/ might/ must etc. + 1st RDW.

**ప్రశ్న:** *i) Would, Should, Could ఏ సందర్భాల్లో ఉపయోగించాలో స్పష్టంగా తెలుపగలరు.*

*ii) sine qua non అంటే ఏమిటి?*

*iii) Simple past, past perfect ఎప్పుడు ఉపయోగించాలి?*

*iv) తెలుగులో ఒక వ్యక్తిని గౌరవంగా సంబోధించేటప్పుడు, "మీరు", "తమరు", "వారు" అని వ్యవహరిస్తాం. అంటే ఏకవచన గౌరవసూచకం అన్నమాట. అలాగే ఇంగ్లిష్‌లో ఒక వ్యక్తిని గౌరవిస్తూ సంబోధించడమెలా?*

*– పి.ఎన్.వి. రమణబాబు, తిరుపతి*

# sine qua non అంటే ఏమిటి?

**జవాబు:** i) Would, should, could ఉపయోగాలు చాలా వివరంగా ఇంతకుముందు ఇచ్చాం. చూడండి.

ii) sine qua non - సైన్‌క్వానాన్= ఏదైనా సాధించాలనుకున్నప్పుడు మనకు అవసరమైన విషయం/ గుణం. అది లేనిదే మనం సాధించలేం.

a) Industry is the sine qua non for success = విజయానికి కృషి అవసరం/ ముఖ్యం (కృషి లేనిదే విజయం పొందలేం).

b) Careful planning is the sine qua non of success in any venture = ఏ గొప్ప కార్యం/ వ్యాపారం విజయానికైనా మంచి పథకం అవసరం/ ముఖ్యం.

iii) Simple past - for past actions, time known; past perfect for past actions, time not stated.

a) I have seen the movie = నేను ఆ సినిమా చూశాను- ఎప్పుడు చూసిందీ చెప్పటంలేదు- tense, past perfect.

b) I saw it last night = నేను దానిని నిన్న రాత్రి చూశాను- ఇక్కడ time - last night అంటున్నాం కాబట్టి, saw - past simple వాడుతున్నాం.

iv) You = నువ్వు/ మీరు. గౌరవ సూచకంగా మీరు అనాలన్నా, you అనే అంటాం. You please అంటాం. అంతకంటే వేరే ఏమీ expressions లేవు.



M.SURESAN

**ప్రశ్న:** *Have పక్కన had ఉపయోగించవచ్చా అనే ప్రశ్నకు she has had this job for the last one year అని example ఇచ్చారు. దీన్ని She has been this job for the last one year అనడం తప్పా?*

*– శిరీష, నెల్లూరు*

**జవాబు:** i) Have + past participle/ has + past participle గతంలో ప్రారంభమై ఇంతవరకూ జరిగిన పనిని తెలుపుతాయి.

నాకు car ఉంది = I have a car (ఇప్పుడు).

నాకు car ఓ సంవత్సరంగా ఉంది =

I have had a car for the past one year అంటాం కదా? అలాగే ఆమెకు ఆ ఉద్యోగం సంవత్సరంగా ఉంది అనేందుకు, పై sentence లో car కు బదులు job వాడండి.

అప్పుడొచ్చే sentence:

She has had this job for the last one year.

She has been this job for the last one year =

ఈ sentence లో verb has been. ఇది be form (అంటే గతంలో ఒక సమయం నుంచి ఇప్పటివరకూ/ ఇంకా ఉండటం (state of being) చెప్తుంది).

కాబట్టి She has been this job for the last one year= ఆమె గత సంవత్సరంగా ఈ ఉద్యోగంగా ఉంది. ఆమె ఉద్యోగంగా ఉండదు కదా? ఉద్యోగంలో ఉంటుంది. అలా అనేందుకు She has been on this job for the last one year. అంటే, అప్పుడు ఆమె ఈ ఉద్యోగంలో ఉంది అని వస్తుంది.

**ప్రశ్న:** *English spelling games గురించి కొన్ని సందేహాలు: 'c, s' – ఇవి ఎప్పుడు ఏవి వస్తాయో ఉదాహరణలతో వివరించగలరు.*

*- C.Madhu, Warangal*

**జవాబు:** ఎప్పుడు c, ఎప్పుడు s వస్తుంది అని చెప్పడం చాలా కష్టం. English లో c ని s లా ఎప్పుడు, k లా ఎప్పుడు, అనేది ఆ పదం ఏ భాషలోంచి English లోకి వచ్చిందనే విషయం మీద ఆధారపడి ఉంటుంది. అది తెలుసుకోవడం ఇంకా కష్టం. అందుకని c తో ఏదయినా కొత్త మాట వస్తే, దాని pronunciation dictionary లో చూసి తెలుసుకోవాల్సిందే.

**ప్రశ్న:** *Question tag లో I am a doctor, aren't I? అని వచ్చినప్పుడు I am not a doctor, am I? అని వస్తుందా? are I? అని వస్తుందా? ఈ రెండూ ఇలా question tag ఎందుకొస్తున్నాయి? తెలుపగలరు.*

*- M.Moses, Vijayawada*

**జవాబు:** I am not a doctor, am I? అనే అంటాం.

**ప్రశ్న:** *i) Kindly clarify that, the main clause should be 'would' or 'should' or according to its subject (I, II or III persons) in the sentences of imaginary condition.*

*The text book of VIII (EM) prescribed by the Govt. of A.P., says that the main clause normally uses 'should', not 'would'. Here normally means....?*

*ii) How ro pronunce the word 'dais'?*

*iii) ప్రతిభాపాటిల్ ఎన్నో రాష్ట్రపతి? తివారి ఆంధ్రప్రదేశ్‌కి ఎన్నో గవర్నరు?*

*- What are the question forms in English for such type of questions?*

*- I.V.Ramaswamy, Karimnagar*

**జవాబు:**

i) మీరు చెప్పినలాంటి సందర్భాల్లో, should వాడకం చాలా పాండిత్యంగా అనిపిస్తుంది. Modern English usages లో, should కి would కి ఇలాంటి సందర్భాల్లో తేడా అంతరించిపోయింది. Direct, Indirect speech లో, conditionals లో requests లో ఇంతకుముందు should వాడే చోట్లన్నింటిలో should కు బదులు British, American English లలో would మాత్రమే వాడుతున్నారు. If I were you, I should like to do it - ఇది old usage. If I were you, I'd (would) like to do it - ఇది modern usage. Present day English లో should- ఒకరు చేయాల్సిన (బాధ్యతగా) పనిని తెలిపేందుకు, సలహా ఇచ్చేందుకు మాత్రమే వాడుతున్నారు.

ii) Dias - డెయిస్

iii) దీనికి English లో సరైన వాక్యంలేదు. ఇది ఇంతకుముందు వివరించాం.

**ప్రశ్న:** *i) I am writing this letter with a good intention. ఇక్కడ intention అనేది countable noun or uncountable noun like information and furniture?*

*ii) What about his letter?*

*How about his programme?*

*పై రెండు వాక్యాల్లో verb ఏమైంది? ఆ రెండింటినీ affirmative sentence లో, passive voice లో ఎలా రాయాలో తెలుపగలరు.*

*iii) He is suffering from joint pain.*

*She is my dream girl- ఇక్కడ joint, dream ఏ రకమైన adjectives?*

*iv) She came here to read the books.*

*She came here for reading the books - ఈ రెండింటికీ ఉన్న తేడాను వివరించండి.*

*- Dr.P.Anjaneyulu, Srikakulam*

**జవాబు:**

i) Intention (ఉద్దేశం) అనేది countable. చాలా అరుదుగా uncountable. అయినప్పటికీ information, furniture లాంటి uncountable మాత్రం కాదు.

ii) ఇది వాడుక వల్ల వచ్చిన మాటలు. Mostly spoken form. అందుకని verbs రావు. ఇలాంటివి మరికొన్ని- Why trouble me now? (Why do you trouble me now బదులు)/ Why not? (ఎందుకు కాకూడదు/ ఎందుకు లేదు?) etc.

(I don't like to go అనేందుకు response గా అనే మాట?)

iii) Joint, dream ఈ రెండూకూడా nouns used as adjectives, college student లో college లా.

iv) రెండూ ఒకటే - అర్థంలో తేడా లేదు.